# తీర్థయాత్ర

## -- పద్మావతి --

"అమ్మా తాతయ్యొచ్చాడే!" అంటూ ఆడుకొంటున్న బొమ్మల నక్కడే వదిలేసి లోపలికి పరుగెత్తింది వసంత. గదిలో పత్రిక తిరగేస్తున్న మంగ పగడాల పెదవులమీద మధుర మందస్మితమొకటి మనోహరనాట్యం చేసింది. పత్రిక నక్కడ వదిలేసి, త్రాచులాంటి జడకొస మెలివేస్తూ హాల్లోవున్న గది ద్వారం వానుకుని నిలబడింది మంగ. ఫలహారం చేసేందుకు కుంపట్లో బొగ్గు లేస్తున్న జానకమ్మ మసి చేతులతోనే హాల్లోకొచ్చింది తండ్రిని ఆహ్వానించేందుకు.

"ఇప్పుడేనా రావడం నాన్నా! ఇన్ని రోజులకన్నా మేం గుర్తుకొచ్చినందుకు సంతోషం!"

"అవునమ్మాయ్! మీకేం మాటలు చెప్తారు! మీ ధ్యాస నేను నలిగిపోతున్నానంటే నమ్ము..."

"పోనీ నాన్నా! మాకోసం నువ్వు బాధపడ్డమెందుకు. అమ్మా, వెంకట్రమణా కులాసాగా ఉన్నారా? మేం పగవాళ్ళమైపోయాము. పగవాళ్ళింటికి నిన్నెట్లా రానిచ్చారు?" జానకమ్మ కొంచెం రోషంగా అంది.

"అదిగాదే అమ్మాయ్! తప్పంతా వెంకట్రమణదే అంటావా?" ముసలాయన బాధగా నవ్వుతూ అన్నాడు.

'ఇంకెందుకు నాన్నా! తప్పంతా మా ఆయనదే... కళ్ళకద్దుకుంటావు గాని రా" ముసలాయన లేచి కాళ్ళు చేతులు కడుక్కొచ్చాడు. జానకమ్మ కాఫీ తెచ్చేందుకు వంటింట్లో కెళ్ళింది.

"ఇదిగోనే! వసంతా! యీ బొమ్మ నీకే! ఎలా వుంది? ఏమే! మంగా! అలా చిక్కిపోయావు."

"బలేబాగుంది తాతయ్యా! రఘు వచ్చాడు. రఘుకు లేదుగదూ తాతయ్యా!"

"ఊహు!..." రఘును తన దగ్గరకు తీసుకుంటూ తల త్రిప్పాడు ముసలాయన.

"తాతయ్యా! ఈ పూలెవరికి?" సంచిలోంచి పూలపొట్లం పైకి తీస్తూ అడిగింది వసంత.

"అది మంగకే! మీ బావ పంపాడు." మంగవైపు చూసి నవ్వుతూ అన్నాడు ముసలాయన

పో తాతయ్యా! బావ నాకెందుకు పంపుతాడు" బాధగా అంది మంగ.

జానకమ్మ కాఫీ తెచ్చి తండ్రికిచ్చింది

"అమ్మాయ్! మంగ మాటా! వెంకట్రమణ ఎలా వున్నాడని కూడా అడగలేదు. తండ్రిని మించిన కూతురే యిది" కాఫీ చప్పరిస్తూ అన్నాడు ముసలాయన.

నిట్టూరుస్తూ కూలబడింది జానకమ్మ.

"ఇంతకూ మీ ఆయన ఏమంటాడు?" కాఫీ గ్లాసు క్రిందపెడ్తూ అన్నాడు ముసలాయన.

"ఏమంటారు? ఎప్పటి మాటే."

"వాడొచ్చి తీసికెళ్తేగానీ మంగను పంపనన్న మాట! అంతేగదూ?"

"ఊ...నువ్వు వాణ్ణి కాస్త కదమాయిస్తే ఏం నాన్నా? వచ్చి తీసుకుపోడూ?" తండ్రివైపు చూస్తూ అంది జానకమ్మ.

"వాడు అచ్చు మీ అన్నను తీసిపెట్టాడే జానకీ! వాడు వచ్చి ఎక్కడున్నాడో గానీ నిన్నే గురుగా యిచ్చిపోయాడు. అదే మూర్ఖం వీడికీ! నే చెప్పక చేశానా?" కళ్ళొత్తుకుంటూ అన్నాడు ముసలాయన.

"తాతయ్యెందుకు చెప్తాడమ్మా! బావ ఎటూ అనమంటే తాతయ్య అలా అన్నాడు!" కసురుతూ అంది మంగ.

"సరేలే! నువ్వొప్పి నీ యిష్టమొచ్చినట్లు ఆడేటట్లు చూసుకో"

మంగ కోపంతో ముఖం ముడుచుకుంది.

"సరే! నువ్వేమంటావే" కూతురువైపు చూస్తూ అన్నాడు ముసలాయన.

"నాదేముంది నాన్నా! ఆయనన్న కాదని నేను పంపనా?"

"వాడొచ్చి తీసికెళ్ళడం లేదు. ఈయన గారు పంపేది లేదు........యింక యింతేనన్న మాట?"

"దాని కర్మ ఎలా వుంటే అలా అవుతుంది" పైట కొంగుతో కళ్ళొత్తుకుంటూ అంది జానకమ్మ.

"ఇంతలో ప్రకాశరావు ఆఫీసునుండి రావడంతో ఆ సంభాషణ అంతటితో ముగిసింది.

"ఏమండీ! ఎప్పుడు రావడం?" మామగారికెదురుగా కుర్చీలో కూర్చుంటూ అడిగాడు ప్రకాశరావు.

"ఇప్పుడేనోయ్!"

"ఏమిటి విశేషం!" అన్నట్లు చూస్తున్నాయి కళ్ళద్దాలలోనుండి ప్రకాశరావు కళ్ళు ముసలాయన వైపు.

"ఏముందోయ్ పిల్లవాణ్ణి పర్మించుకుందామని. దారేదైనా పిల్లల్ని మానిపోదామని..." అన్నాడు ముసలాయన.

"ఓహో!" అన్నట్లు కంఠంలో వ్యంగ్యం వినిపించగానే ముసలాయన గుండె జల్లుమంది.

మంగ యింక అక్కడ నిల్చోలేక గదిలోకెళ్ళింది. తల్లో ఏవేవో ఆలోచనలు తిరుగుతున్నాయి. అమ్మమ్మమీదా, బావమీదా చెప్పలేనంత కోపమొచ్చింది. బావ నిజంగా మోసగాడు! ఆ కల్లబొల్లి మాటలన్నీ తను నమ్మింది. నిజంగా తనమీద ప్రేముంటే పెళ్ళిపీటలమీదనుండి లేచిపోవడం ఎందుకు? ఇంటికి కబురైనా చెయ్యడూ? అది పెద్దవాళ్ళకు జవాబు చెప్పలేక తను చచ్చిపోతుంది! పోనీ అమ్మమ్మకైనా ఆమాత్రం తెలీదూ? అమ్మమ్మ చెప్తే బావ వినకుండా పోతాడా? చిన్నప్పట్నుండి తన చేతుల మీద పెంచిందే? ఆమాత్రం వినడూ? బావకు తనిచ్చి చేసుకోవాలని తనకు 'మంగా' అని పేరు పెట్టింది అమ్మమ్మేగదూ? మంగ విశాలమైన కళ్ళు నీళ్ళతో నిండాయి. తలుపు గడియపెట్టి మంచం మీద పడుకుని కళ్ళు మూసుకుంది భారంగా; హృదయం బరువుగా మూల్గింది.

ఆరోజు తనకు బాగా గుర్తుంది.

"మంగా! మీ బావ ఎవర్నో పెళ్ళి కూతుర్ని చూసుకొచ్చాడు. నీయిష్టం మరి! జాగ్రత్తగా కాపాడుకో" అన్నాడు తాతయ్య నవ్వుతూ.

తనహృదయం విలవిల్లాడింది.

తర్వాత వారం రోజులకొచ్చాడు బావ. అమ్మా నాన్నా, ఆయనకు మర్యాద చేసేరు. వాళ్ళ భయం నిజమే. తనూ అడక్కుండా వుంది. కాని తన మనసుండబట్టలేక ఆగనీదు. అమ్మ వంటింట్లో ఏమో వుంది. పుస్తకానికని గదిలోకొచ్చిన బావను నిలేసింది తను.

"నిజమేనా బావా!" తనకళ్ళు బావ కళ్ళలోని లోతులను చూస్తున్నాయి.

"ఊ........."

తనహృదయంలో మంటలురేగాయి.

"అమ్మాయెవరేంటి?" బాధనంతా అణిచేస్తూ అంది.

"మరదలే!"

"ఆ!" తను ఆశ్చర్యంతో నోరు తెరవకుండా వుండలేకపోయింది.

"అవును మంగా! యిరవై వేలంట! ఓహ్! ఓ పెద్ద బంగళా కట్నం కూడా వచ్చు! లేకుంటే కాణీ కొనక్కర్లేదు!" తనకళ్ళలోకి తమాషాగా చూస్తూ అన్నాడు బావ. బావ వెళ్ళిపోయిందాకా తనకళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

"నీమీదే ఆశలు పెట్టుకున్న నన్నేం చేసావు?" అని అక్కడే బావకళ్ళల్లో వాలి పడాలనిపించింది తనకు. కాని ఆత్మాభిమానం అడ్డుపడింది. తనంటే లెక్కలేని బావయందు తన ప్రేమ ఎందుకు వెల్లడి చెయ్యాలి?

"అమ్మాయి బాగుంటుందా?" నవ్వుతూ అన్నదేగాని కళ్లల్లో నీళ్లను ఆపలేకపోయింది.

"ఓ! ఎంతో! అసలో! గ్యారంటీ కలర్!" తన హృదయం చివుక్కుమంది.

"భగవంతుడిచ్చినదానికి మనమేం చెయ్యగలం బావా! నేను నల్లగా వుంటే నన్నలా అనేవాడివేగా?" అమ్మాయెలా వుంటే నేమి? కట్నమిస్తున్నారుగా వండిగా!" కసిగా అంది తను.

"అవును మరి! అందుకేగా చేసుకోబోతున్నది" బావవైపు మాళ్ళీ తను తల దించుకుంది. కళ్ళల్లో నీళ్ళు చెంపలమీద జారాయి. బావ తన మునివేళ్ళతో గడ్డం పైకెత్తి తన తడికళ్ళల్లోకి చూశాడు జాలిగా—బాధగా.

"మంగా!"

"ఊ..."

ఏడుస్తున్నావా?"

"లే...దు"

"యీ నీలాలకళ్ళలో నీళ్ళు నే చూడలేను మంగా! నువ్వు నాకంటే నిజమనుకున్నావా? ప్రపంచాన్నంతా కట్నంగా యిచ్చినా, నా మంగను తప్ప మరొకర్ని పెళ్ళి చేసుకుంటానా? పెళ్ళి చూపులకసలు రాలేదు మంగా! తప్పనిసరిగా అమ్మాయిని చూడలొచ్చింది. ఇన్ని రోజులుగా యింటేవన్నమాట సమర్థం చేసుకుందీ?" ఎంచేతో తనగడ్డం ఎత్తిపట్టుకుని, మడత్తో చెంపలమీద కన్నీళ్ళు తుడుస్తూ—బాధగా—బరువుగా ఒక్కమాటే నోట్ల పలికాడు బావ–ఆరోజు.

తన కళ్ళు బావ కళ్ళల్లోకి చూసి నవ్వాయి.

"నీ కళ్ళలో ఎంత కాంతి వుంది మంగా!"


సన్నగా నవ్వుతూ అన్నాడు బావ.

తను బరువుగా కనురెప్పలను దించింది. బుగ్గమీద మెల్లగా మీటి పుస్తకం తీసుకుని వెళ్ళిపోయాడు బావ అమ్మ అటు రావడంతో. ఆలోచనలను ఆపి భారంగా నిట్టూర్చి కిటికీలో నుండి ఆకాశంవైపు సాగి చూసింది మంగ. వర్షాకాలం కాకున్నా ఆకాశం మేఘావృతమై వుంది. ఆకాశంలాగే వుంది తన హృదయం అనుకుంది మంగ. కాని తన హృదయంలో మబ్బులు వర్షించే దెప్పుడో! తన హృదయం నిర్మలమయ్యేదెప్పుడో! ఊహు! తన హృదయంలో మబ్బులు వర్షించవు. జీవితాంతం యింతే! లేకుంటే నాన్నకి పట్టుదల ఎందుకూ?

తర్వాత తను బావను పెళ్ళిపీటల మీద చూసింది. తన మెళ్ళో కట్టేందుకు మంగళసూత్రం పట్టుకుని లేచి నిలబడ్డ బావ నానోద్వ

ఎప్పుడూ ఇంతే—32

శంకర్.




స్వరూపాన్ని ఏనాటికీ తను మర్చిపోలేదు. అమ్మమ్మ తన బరువైన ప్రాణాన్నెత్తి పట్టుకోగా – ఆ కన్యాదానం తనదాన్నిగా చేసుకున్నట్లు పవిత్రబంధాన్ని తన మెళ్ళో ముడి వేసాడు. తను–ఆ మధురస్వప్నిక జగత్తులో నుంచి మేలుకోకముందే పెళ్ళిపందిరిలో నే ఏదో గోల బయలుదేరింది. బావ స్నేహితుల్తో నాన్న తగువేసున్నారు. ఆనాటి—ఆ చిన్న తగువు యింతదూరం దారి తీస్తుందని ఎవరనుకున్నారు?

పెళ్ళిపీటల నుండి లేచి బావ, తన స్నేహితుల తరపున వకాల్తా పుచ్చుకోవడం—మాటా మాటా పెరిగి చివరకు నాన్న బావపై చెయ్యిచేసుకోవడం జరిగింది. బావ ఆ అవమానాన్ని భరించలేక అమ్మమ్మా, తాతయ్యనూ, స్నేహితుల్ని తీసుకొని బండెక్కాడు. అమ్మ ప్రార్థనలూ, కన్నీళ్ళు వాళ్ళ నాపలేకపోయాయి. ఇదంతా తనకు కలదన్నట్లు మనః ప్రపంచంలో వుండిపోయాయి. నాన్న. తర్వాత తాతగారు సంధి నెరపడానికొచ్చారు.

"వాడొచ్చి క్షమాపణ కోరుకుని తీసికెళ్ళనీ పంపేది!"

"వాడు రాడనుకో! పంపేది లేదా?"

"ఏం చెడిపోయిందేం? మేమేమంత అభిమానం చచ్చిన పీనుగలం కాదు. తీసికెళ్ళకుంటే వుంటుంది. నా బిడ్డ నాకేం బరువుగాదు."

నాన్న హుంకరించాడు.

"అయితే గాన్నింట్లో పెట్టుకుని 'లక్షరీ' ఏం జవాబు చెప్తావు?" తాతయ్య తన పిసరి జ్ఞానాన్ని చూపించాడు.

"నానేం లోకానికి భయపడేవాణ్ణి కాను. వచ్చే సంవత్సరం మెడిసిన్‌లో చేర్పిస్తా. అడ్డమైనవాళ్ళలా జవాబు చెప్పాల్సిన అవసరం నాకేం లేదు" నాన్న తన ఆఫీసరు హోదా చూపించాడు. అమ్మ కన్నీళ్ళు నాన్న హృదయాన్ని కదల్చలేక పోయాయి.

అంతే! తాతయ్య వెళ్ళిపోయారు. నెలలు గడిచిపోయాయి. బావ రాలేదు. నాన్న పంపలేదు. నాన్నది తప్పంటాడు బావ. బావది తప్పంటాడు నాన్న. ఎవరిది తప్పో తనకీనాటికీ తెలీదు! బావ కఠినత్వానికి, నాన్న మూర్ఖత్వానికి తన హృదయకుసుమం నలిగిపోయింది.

"ఏమేవ్! మీ నాన్న మళ్ళీ పెళ్ళి చేస్తాడేంటే? అని నవ్వుతూ ఓ రోజు పేరంటంలో అన్న స్నేహితురాలి మాటను చిరునవ్వుతో భగభగమండే హృదయంలోకి స్వీకరించింది. అంతే ఆనాడు పెళ్ళింట తను మళ్ళీ యీ రోజు చూస్తుంది. కాని ఫలితం ఒకటే! నాన్నకు ఆత్మాభిమానం జాస్తి. అలకన్నా జాస్తి బావకు. తనకు తెలుసు యిద్దరిలో ఎవ్వరూ ఓడిపోరు.

"మంగా!" ముసలాయన గొంతు. ఆలోచనలను ఆపి—హాల్లోకొచ్చింది మంగ. బద్ధ ముంగిళ్ళు అసలు విషయాన్ని పట్టిచ్చాయి ముసలాయనకు.

"ఏం చేస్తున్నావే గదిలో? మీ బావను తలచుకుంటున్నావా?"

"అంత అవసరం యిక్కడెవరికీ లేదు" మంగ కోపంగా అంది.

"నిజంగా మీ నాన్నకు కూతురివే నువ్వు! నా బంగారు తల్లీ! మంగా! నిజం

(59-వ పేజీ చూడండి)

# తీర్థయాత్ర

(13-వ పేజీ తరువాయి)

గా మీ బావగారంటే యిష్టంలేదూ? నా దగ్గరెందుకు దాపరికం! యీ ముసలాడి కన్నీ తెలుసులేమ్మా!"

"అబ్బ! తాతేంటి యిలా మాట్లాడ్తాడే" అనుకుంది మంగ మనసులో.

"పో! తాతయ్యా! నువ్వెప్పుడూ యింతే మాట్లాడావు".

"సరే పో! అమ్మ కాఫీకి పిలుస్తుంది" చిరునవ్వు కళ్ళల్లో హాస్యం చేస్తుండగా మంగ వంటింట్లోకి దారితీసింది.

"వెఱ్ఱి మాలోకం" ముసలాయన గొణుక్కున్నాడు. రాత్రి భోజనాలయిన తర్వాత అందరూ వెన్నెల్లో కూర్చొని తాంబూలాలు వేసుకుంటున్నారు. మంగ వరండాలో కుర్చీలో కూర్చుని పేపరు తిరగేస్తుంది. జానికమ్మ పక్కలు సర్దుతుంది.

"మంగా! నా స్నేహితుడొకడు ఎం. ఏ. సీటుకు రికమెండ్ చేస్తానన్నాడు. చేరవుగదూ?" మంగ గుండెలు దడదడలాడాయి.

"నాన్న అన్నంత పని చేస్తారు!" మంగ విలవిలా కంపించింది.

దీనంగా రక్షించమన్నట్లు చూసింది ముసలాయన వైపు.

"లిటరేచర్ తీసుకుంటా నాన్నా!"

"సరే! నీ యిష్టం తల్లీ!"

ముసలాయన ఏదో ఆలోచనలో పడ్డాడు.

"తాతయ్యా! నువ్వేమంటావు!"

"నాదేముందే! మీ యిష్టం! నాతో తిరుపతికి పంపవోయి మంగను. వచ్చేటప్పుడు దార్లో దింపేసి పోతాను."

"ఇప్పుడు నాకు తీర్థయాత్రలే తక్కువ" అనుకుంది మంగ మనసులో.

"ఇప్పుడెందుకండీ...." అన్నాడు ప్రకాశరావు.

"ఇప్పుడంటే! దానికో వైభోగం లేదోయ్! నాతో పంపడం యిష్టంలేకుంటే సరేలే...." ముసలాయన బాధగా అన్నాడు.

"ఇప్పుడొస్తాను తాతయ్యా!" మంగ పేపర్లోనుండి తలెత్తి అంది.

"అదేంటే అట్లాంటావు నువ్విప్పటికి తిరుపతి చూళ్ళేదుగా! దానీ తాతయ్యతో వెళ్ళి చూసిరాకూడదూ? సెలవులు వెలగబెడుతున్నావుగా!" జానికమ్మ కల్పించుకుని అంది

కానీ ప్రకాశరావుకు కూతుర్ని మామగారితో పంపడం ఎంతమాత్రమూ యిష్టంలేదు. ఆ మాట మామగారి ముఖంమీద చెప్పలేడు. ఎంతైనా పేరుమోసిన వకీలు! ఈ విషయంలో భార్యా, మామగారూ ఒకటయ్యారు.

"అనవసరంగా నాదే తప్పయిందమ్మాయ్!" పశ్చాత్తాపం ముసలాయన కళ్ళల్లో బాగా కన్పిస్తోంది.

"సరే అలాగే తీసికెళ్ళండి!"

* * *

"తాతయ్యా! యిదేంటి యిది తిరపతి పోయే బండి కాదూ?" ఆశ్చర్యంతో అంది మంగ.

"ఎగబడుపళ్ళి రైలుమారాలే వే!"

మంగ మాట్లాడకుండా రైల్లో ఎక్కి కూర్చుంది. ఓ రెండు గంటలయిన తర్వాత "నెల్లూరుసౌత్" అని చదవగానే విశాలమైన మంగకళ్లు యింకా విశాలమయ్యాయి.

"తాతయ్యా! యిదేంటి నెల్లూరు కొచ్చాం!"

"ఎందుకే తల్లీ! అంత గాబరా!" ముసలాయన నవ్వుతూ అన్నాడు.

అందమైన మంగ కళ్ళల్లో అనుమానపు నీడలు అలా అలా పారాడాయి!

"గుంటూరుకా తాతయ్యా!"

"అవునమ్మా! బావదగ్గరకు"

"మోసం! దగా! తిరుపతికి తీసికెళ్తానని నాన్నతో చెప్పి యింత మోసమా? యీ విషయం తెలిస్తే నాన్న ఎంత బాధపడ్తారు. అమ్మకు చెప్పకుండానే..." మంగ కళ్ళల్లో నీళ్లు తిరిగాయి.

"మీ అమ్మకు తెలుసులేవే! పోనీ మీ బావదగ్గరకు రావడం యిష్టంలేకుంటే తిరుగుబండిలో పంపేస్తాను" ముసలాయన గంభీరంగా అన్నాడు. మంగ మండిపడింది.

"అయితే యిదంతా బావప్లానన్నమాట!"


"శివ! శివా! వాడే పాప మెరుగడు తల్లీ! యీ తప్పంతా నాదే. తిట్లేవన్నీ నన్నే తిట్టు! కానైనా యీ విషయం ముందుగా అనుకోలేదు. మీ నాన్న నిన్నో డాక్టర్ని చేస్తానంటుంటే సంసారం నవ్వులపాలవుతుందని... నేనే... ముసలాయన ప్రాధేయపూర్వకంగా చెప్పాడు.

మంగ మౌనంగా కూర్చుంది. బావదగ్గరకు పోతున్నానని సంతోషం — నాన్నెంత బాధపడ్తారోనని దుఃఖం హృదయాన్ని సమంగా పంచుకున్నాయి. గుంటూరు రాగానే దిగి తాతా మనుమరాలూ, జట్కా చేసుకున్నారు.

"అమ్మమ్మా!" మంగ హృదయం పొంగి పొరలింది.

"ఎన్నాళ్లకొచ్చావే నిన్ను చూసి" తల నిమురుతూ అంది ముసలావిడ.

మంగ విషయమంతా చెప్పి. ప్రకాశరావెంత కోపగించుకుంటాడో, ఎంత బాధ



"చూశావా చూశావా! అద్దానికి తెర కట్టేసింది"

—చిత్రం: కె. సత్యనారాయణ.

# తీర్థయాత్ర

వచ్చాడో? కన్నీళ్ళు తుడుచుకుంటూ వాపోయింది.

'నీ తప్పేమీ లేదని-యిదంతా నేనే చేశానని-ఆ కోపమేంటో నామీద చూపించమని యీ రోజే మీ నాన్న కోజాబు రాశాలే" అంటూ ఓదార్చాడు సూర్యనారాయణ.

"వంట్రయింది."

"వాళ్ళమ్మమ్మ గారింటికి వెళ్ళాడు. సాయంకాలానికొస్తాడేమో"


'సరే! నేనలా బజారుదాకా వెళ్ళొస్తా. మంగా! నీకు సంపెంగపూలు తేవాల్నా!"

"నాకేమొద్దు!" మంగ కండ్లు


* కుమారి మాత్రలు *
బహిష్టు సమయంలో అనేక బాధలు పడే స్త్రీలకు బాధలన్నీ తొలగించును సాదా: రు. 3
స్పెషల్: రు. 5 అదనపు స్పెషల్: 8/-
ఇంగ్లీషులో వ్రాయండి.
DEEVEE & Co ... -40

వివాహానందానికి
మరపురాని సువాసనలుగల 4 రకాల సెంటు సెంట్లు రు 12 వి రు 6 లకు వి. పి. పోస్టు ఖర్చు లేకుండా భారత్ సెంటు ఇండస్ట్రీస్ ఏలూరు ఆంధ్ర వారు ప్రచారానికి పంపుతున్నారు.

మెట్టూరు
మల్లులు • లాంగ్‌క్లాత్
మెట్టూరు మల్లులు - శ్రేష్ఠమైన మల్లులు
తయారించువారు
మెట్టూర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్,
మెట్టూరు డామ్ ఆర్. యస్, సేలమ్ జిల్లా.
మ్యానేజింగ ఏజెంట్లు
డబ్ల్యు. ఎ. బియర్డ్‌సెల్ & కంపెని
(ప్రైవేటు) లిమిటెడ్, మద్రాసు-1

PAKCO పాకో స్లో స్పీడ్, కోల్డు స్టార్టింగ్ కూడ్ ఆయిల్ ఇంజనులు
—: ప్రత్యేక లక్షణములు :—
* పనిచేయ ప్రారంభించుట తేలిక
* తక్కువ ఇంధన ఖర్చు
* క్రమమైన వడిక
* దృఢమైన నిర్మాణం
* ఎక్కువ మన్నిక
* అద్భుతంగా పనిచేయును

* స్పేర్ పార్ట్సు, ఇంజక్షన్ పరికరములు
మద్రాసు ఆంధ్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రములకు ఏజంట్లు
Grams. LAMP'
K. S. SHIVJI & CO., (Estd 1903)
Phone: 361
పోస్టు బాక్సు నెం. 5. 178 79 బ్రాడ్వే. మద్రాసు 1

టక్కుటక్కుమంటున్నాయి.

"మంగా! తలంటుతా రావే'

"నాకక్కర్లేదు. నిన్ననే తలంటు కుంది" మంగ విసుక్కుంది.

మంగ హృదయం కోపంతో నిండిపోతున్నది.

"బావ రావాలి. అప్పుడు బావ పని చెప్తాది. ఏంకే వాళ్ళదగ్గర కుమారపాణి చెప్పి తీసుకపోతే నేం?

కసురుకుంటూ నే తలంటుకుంది మంగ.

సాయంకాలం గులాబిపూలతో జడ కుట్టింది ముసలామె. ఆకుపచ్చరంగుల మైన గా క్రేప్ చీర, తెల్లని జరీఅంచు, క్రేప్ జాకెట్టు తొడుక్కుంది. మెళ్ళో ఎర్రని పూసల గొలుసూ, చెవుల్లో ఎర్రరాళ్ళ రింగులూ మంగ అందాన్ని మరింత ఇనుమడింపజేస్తున్నాయి.

"డాబామీద సంపెంగ పూలున్నయి గాని కోసుకురావాల్నా! దండకట్టి పెడతాను"

'యివి చాలవేంటి?" కసుర్కుంది మంగ.

'సంపెంగలంటే మీ బావకు ప్రాణమే తల్లి!"

"అయితే దండకట్టి క్రాపు చుట్టూ చుట్టు వేంటిరా అమ్మమ్మా!" చప్పట్లు చరుస్తూ అంది మంగ.

"నీ చిలిపితనం వదలేవు మంగా! అలాగే వేసుకుపోగాని కోసుకోరా పో నా బంగారుతల్లి కదూ!" పూలబుట్ట తీసుకుని డాబాకెక్కింది మంగ, నిర్మల నీలాకాశమంత తనదే అన్నట్టు గంతులేస్తూ చుక్కలు తళతళ లాడుతున్నాయి. సంధ్యా రమణి కెంపు బిళ్ళలా వుంది పశ్చిమదిక్కు.

ఒక్కొక్క పువ్వే మెల్లగా తుంచుతూ ఆలోచిస్తుంది మంగ. ఇంతలో వెంకట్రమణ మెల్లగా వచ్చి మంగ కళ్ళు మూశాడు.

"బావేనే! వదులు బావా!" వెంకట్రమణ చేతుల్ని విసురుగా తీసేసింది మంగ.

"మంగా! నిజంగా! దివినుండి భువికి వచ్చిన అప్సరసలా వున్నావు" మంగ సౌందర్యసంపదను అరమోడ్పు కన్నులతో ఆస్వాదిస్తూ అన్నాడు వెంకట్రమణ. మంగ చెక్కిళ్ళు సిగ్గుతో ఎఱ్ఱబడ్డాయి.

"నీ చేతులు కందిపోతాయి. యిలా యివ్వు నే కోస్తా"

"అక్కర్లేదు బావా! చేతులు కందిపోతా యాట! ఇన్నాళ్ళుగా నా హృదయమే కందిపోయిందే! అప్పుడేంతో నీ ప్రేమ ఏమైందో? మంగ కోపంగా వుంటుందని వెంకట్రమణ వూహించాడు. అందుకే మంగ కోపాని కంతగా ఆశ్చర్య పడ్లేదు.

"నామీద కోపమొచ్చిందిగదూ? నేనేం చేసేది మంగా? ఒకవేళ వస్తానని అనుకో- అప్పుడెందరో ఏమనుకుంటా ... మంగ

తిట్టుంటావు — నన్నేమంటావు? ఛా! బావ అత్తయ్య నా మీద లేదంటావు అనవ్వూ?"

మంగ తనలో తానే నవ్వుకుంది.

"తెలివంటే నీదే బావా!" పెదవుల మీద చిరునవ్వు తొణికిసలాడగా, కనుకొనకుల్లో నుండి చూస్తూ అంది మంగ.

వెంకట్రమణ కళ్ళు బాధగా నవ్వాయి. మంగ వైఖరికి వెంకట్రమణ హృదయం విలవిల్లాడింది.

"పాపిష్టి! నే బద్ధాన్ని అనుకో" గద్గదకంఠంతో అన్నాడు — ... వాడు ... ఆ కళ్ళల్లో కళ్ళు తిరిగినట్లనిపించింది మంగకు. మంగ హృదయం కరిగిపోయింది.

"అది కాదు బావా......"

మంగ ఏదో చెప్పబోయింది.

"అవునే! మా నాన్నకే అభిమాన మున్నాదేంది — పెద్ద ఆస్తిపరుడుగా! నీ కళ్ళముందు యీ సుమా... మనిషిగా నిలబడను లే..." వెంకట్రమణ కంఠం వణికింది. మంగకు తనమీద తనకే కోపం జాలీ కలిగాయి. తను బావపట్ల ... అనుకుంది. బావ చెప్పింది నిజమే. నాన్న ఆస్తిపరుడైతే మటుకు......

"నన్ను క్షమించు బావా!" యన్ని రోజులుగా గుండెలో దాచుకున్న కోరిక ముంతో కన్నీళ్ళ రూపంలో చెంపల మీద జారగా అంది మంగ.

"ఛా! ఛా! రోజూ, రోజూ చిన్న పిల్లవైపోతున్నావు మంగా!" దగ్గరకు తీసుకుని కన్నీళ్లు తుడుస్తూ అన్నాడు వెంకట్రమణ.

"నాన్నెంతో బాధపడాడు. నువ్వొచ్చి తీసుకెళ్తుంటే. నాన్న పంతం మంగా పంతే వాడు" యారాటి నవ్వుతూ అంది మంగ. తిరా్గి ఎందుకన్నానా అని బాధపడింది. "అతను పంతం చేసేవాడే! నన్ను నీ నాన్న తీసుకొచ్చి యిక్కడ కొస్తే నేనెంత పంతం చెప్పినవాణ్ణి! పాపం నువ్వు నిను కొండలవాణ్ణి దర్శించుకుంటావని అను కుంటాను నా వక్క! మంగ కళ్ళల్లోకి చూసి నవ్వుతూ అన్నాడు వెంకట్రమణ.

"మరి నేను దర్శించే దేవుణ్ణి బావా? ఏడు కొండలవాడేగదా? మనవిరా కోపంతో యిక నాన్న యిక్కడకు రానేమో?" దిగులుగా అంది మంగ.

"ఎందుకు రాడూ? మనమను పుట్టాడని తెలిస్తే పరుగెత్తుకుంటూ వస్తాడు!" తన బాహువుల్లో మంగను బంధిస్తూ అన్నాడు వెంకట్రమణ.

"పో! బావా!" వెంకట్రమణ విశాల వక్షంలో ముఖాన్ని దాచుకుంటూ అంది మంగ! ☆





రెమి హాస్యనాటకం — ప్రతి శుక్రవారం రేడియో సిలోను — 41.73 మీటర్ల మీద రా॥ 8-30 నుండి 8-45 గం॥ల వరకు వినండి.

# కుటుంబ నియంత్రణం
## గర్భనిరోధానికి

స్త్రీలు సేవింపదగిన ఔషధము స్పెక్ టేబ్లెట్స్ (రిజిష్టర్డ్) గర్భము రాకుండేందుకు లేలికగా నోటిలో వేసుకొని సుంగే ముందు 12 రోజులు ముందు వాడిన యెడల గర్భధారణ కాకుండా చేయును.

పుట్టికొన్న పాకెట్టు 24 మాత్రలు వెల రు 12/- వి.పి. ఖర్చులు ప్రతిచోట దొరుకును

ఇండియాలోను, విదేశాలలోను ఈమందు నాడినవారు ఆయాచితంగా అనేక యోగ్యతాపత్రము లను పంపియున్నారు...



SEENU & CO.,
23. K. TANDAVARAYA GRAMANI ST - MADRAS-21.
GRAMS: ORCAB, (ESTD 1946), PHONE 55557.
(ADVT. PERMITTED UNDER G.O. MS. NO. 1181, HEALTH)